క్లుప్తంగా

ఘనంగా తీజ్ వేడుకలు



దుగ్గొండి : మండలంలోని మంగళితండా గ్రామంలో శుక్రవారం తీజ్ వేడుకలను బంజారాలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేకంగా తయారుచేసిన వెదురు బుట్టల్లో పెంచిన గోధుమ నారును పట్టుకుని డప్పు, చప్పుళ్లతో ఆడి, పాడి సంతోషం వ్యక్తం చేశారు అనంతరం చెరువు వద్దకు వెళ్లి తీజ్ బుట్టలను నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో ధరావత్ రాజయ్య, మున్యా నాయక్, వీరస్వామి నాయక్, లింగమూర్తి, లింగులు, స్థానిక గిరిజన మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

ఘన నివాళి



నర్సంపేట : కమ్యూనిస్టు ఆదర్శాలకు నిలువెత్తు నిదర్శనం తరిమెల నాగిరెడ్డి అని సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకుడు మోడెం మల్లేషం తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని సీపీఐ(ఎంఎల్) కార్యాలయంలో నాగిరెడ్డి వర్ధంతిని శుక్రవారం జోనల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈర్ల పైడి, ఈరెల్లి రాంచందర్, భూమా అశోక్, శివరాత్రి కుమార్, భువనగిరి సారయ్య, కడారి సురేష్ పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను కొనసాగిస్తాం..



దుగ్గొండి : అమరుల ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ ఎంఎల్ తిమ్మంపేట గ్రామ కార్యదర్శి కూనూరు సతీష్ అన్నారు. శుక్రవారం తరిమెల నాగిరెడ్డి వర్ధంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. భారత కమ్యూనిస్టు ఉద్యమానికి రూపకల్పన చేసిన ఘనత నాగిరెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో శివరాత్రి కుమార్, నల్లగొండ రాజుకుమార్, శ్రీరాముల ప్రశాంత్, నాగరాజు, నిరంజన్, శివ పాల్గొన్నారు.

పత్తి పంటలో నీరు నిల్వకుండా చూసుకోవాలి



ఖానాపురం : ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో పత్తి పంటలో నీరు నిల్వకుండా చూసుకోవాలని ఏఓ బోగ శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు మండలంలోని దబ్బీర్‌పేట, ధర్మారావుపేటతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిలో నీరు అధికంగా ఉంటే తెగుళ్లు, కుళ్లిపోయి మొక్కలు చనిపోయే అవకాశం ఉంటుందన్నారు. వర్షం తగ్గిన తర్వాత నత్రజని, భాస్వరం, పొటాష్ 5గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నాగరాణి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సొంత భవనాలు ఏర్పాటు చేయాలి

నర్సంపేట రూరల్ : నర్సంపేట పట్టణంలో ఉన్న కళాశాల, హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఏబీవీపీ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రభుత్వ కళాశాల, హాస్టల్‌లల్లో నెలకొన్న సమస్యలను శుక్రవారం సందర్శించి అడిగి తెలుసుకున్నారు. నాయకులు ప్రదీప్, కిషోర్, వినయ్, ప్రశాంత్, రాజేందర్, వినయ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ చేయూత



రాయపర్తి : భారీ వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్న మండలంలోని పెర్కవేడులో శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వెన్ను కృష్ణమూర్తి, బీర్రు చంద్రయ్య, ఆంధ్ర కొమురయ్య, తాటికాయల కొమురమ్మ, తోటకూరి సోమయ్యలకు సరుకులను పంపిణీ చేసినట్లు సర్పంచ్ చిన్నాల తారశ్రీరాజబాబు తెలిపారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు బిల్లా సుభాష్‌రెడ్డి, కొమురవెల్లి లింగమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఖానాపురం: కూలిన ఇంటి వద్ద ఎంపీపీ, బాధితులు



నల్లబెల్లి: అర్శనపల్లిలో కూలిన గోదాం ప్రహరీ



సంగెం: కుంటపల్లిలో.. ఇన్‌చార్జ్ తహసీల్దార్



వర్ధన్నపేట: ఊట నీటిని ఎత్తిపోస్తున్న మంజుల

వాన ఆగింది.. నష్టం మిగిలింది

- ధ్వంసమైన రోడ్లకు తక్షణమే మరమ్మతు
- పరిశీలించిన అధికారులు, పాలకులు



కోతకు గురైన బీటీ రోడ్డు



నెక్కొండ: దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు



సంగెం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డు



సంగెం: వెంకటాపూర్‌లో కూలిన ఇంటి వద్ద..

నెక్కొండ : దెబ్బతిన్న రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేసి, రవాణా సౌకర్యం కల్పిస్తామని ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ అన్నారు. మండలంలోని వట్టి వాగు ఉధృతితో దెబ్బతిన్న పంటలను, రోడ్లను సంబంధిత అధికారులతో కలిసి ఎంపీపీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వట్టి వాగు ఉధృతి కారణంగా నెక్కొండ-చంద్రుగొండ, నెక్కొండ-నర్సంపేట ప్రధాన రోడ్లు కోతకు గురయ్యాయన్నారు. కార్యక్రమంలో నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఏఈ సందీప్, పీఆర్‌ఏఈ రాజ్‌కుమార్, అమీన్‌పేట సర్పంచ్ గరికపాటి హన్మంతరావు, ఎంపీటీసీ లింగాల అజయ్, సంగని సూరయ్య, కొణిజేటి భిక్షపతి, నాయకులు దేవనబోయిన వీరభద్రయ్య, కారింగుల సురేష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

కల్లెడలో అధికారుల పర్యటన

పర్వతగిరి : మండలంలోని కల్లెడలో శుక్రవారం తహసీల్దార్ కోమి, ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా కల్లెడ-బూర్గుమళ్ల ప్రధాన రహదారి, కల్లెడ ఊర చెరువుతో పాటు గ్రామాల్లోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. భారీ వర్షాలతో కల్లెడ చెరువుకు ప్రమాదం పొంచి ఉండడంతో గండి పెట్టారు. గండి కారణంగా పూర్ణచందర్‌రావు అనే రైతుకు జరిగిన నష్టాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, సర్పంచ్ సంపెల్లి శోభపరమేశ్వర్, ఎంపీఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

కూలిన రోళ్లకల్ శ్మశాన వాటిక డ్రెస్సింగ్ రూం

పర్వతగిరి మండలంలోని రోళ్లకల్ శ్మశాన వాటిక డ్రెస్సింగ్ రూం భారీ వర్షాల వల్ల ఆకేరు వాగు వరద నీటికి శ్మశాన వాటిక దగ్గర నుంచి ప్రవహించడంతో కోతకు గురైంది. దీంతో డ్రెస్సింగ్ రూం పూర్తిగా కూలి పోయింది. డంపింగ్ యార్డు షెడ్డు సైతం పూర్తిగా కూలిపోయింది.

పరిహారం ఇప్పించడానికి కృషి..

ఖానాపురం : భారీ వర్షాలతో ఇళ్లు కూలిపోయిన గిరిజనులకు ఐటీడీఏ నుంచి పరిహారం అందించడానికి కృషి చేస్తానని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు తెలిపారు. ఈ మేరకు మండలంలోని మంగళవారిపేటలో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్లను శుక్రవారం పరిశీలించారు. వెంకటనర్సయ్య, సర్పంచ్ రమేష్, మౌలాన, ఎల్లయ్య, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

వర్షం... నష్టం..

దుగ్గొండి : మండలంలో కురిసిన భారీ వర్షానికి 14 పెద్ద చెరువులు, 90 చిన్ననీటి వనరులు జలకళను సంతరించుకుని మత్తళ్లు పోస్తున్నాయి. వరద ప్రవహానికి తిమ్మంపేట-కమ్మపల్లి రోడ్డు దెబ్బతిన్నది. ఆయా గ్రామాలలో 7 ఇళ్లు కూలిపోయాయి. 15 విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. ట్రాన్స్‌కో సిబ్బంది శుక్రవారం మరమ్మతులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

కూలిన ఇంటి గోడలు, విరిగిన స్తంభాలు

చెన్నారావుపేట : మండలంలోని ఇప్పటి వరకు 13 ఇంటి గోడలు కూలాయి. పోలీస్ స్టేషన్ సమీపంలోని రోడ్డు పూర్తిగా కోతకు గురైంది. గ్రామాలలో నెలకొన్న సమస్యలను సర్పంచ్‌లు పరిష్కరిస్తున్నారు. శుక్రవారం చెన్నారావుపేట గ్రామానికి చెందిన హంస శ్రీనివాస్ ఇంటి గోడ కూలిపోయింది. లింగగిరిలో ఇంటి గోడలు కూలిన కుటుంబాలను సర్పంచ్ మాదారపు భాస్కర్ పరిశీలించారు. అక్కల్‌చెడ శివారు హర్య తండాకు చెందిన బాదావత్ పూలు ఇంటి గోడ కూలిపోవడంతో బీఆర్‌ఎస్ మండల నాయకులు కంది కృష్ణ చైతన్య రూ.2,000 సాయం అందించారు.

సంగెంలో..

సంగెం : మండలంలోని వివిధ గ్రామాల్లో ఇప్పటి వరకు 33 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఐదు విద్యుత్ స్తంభాలు విరిగాయి. పంట చేలల్లో వరద నీరు నిలవడంతో పత్తి, మొక్కజొన్న, వరి నారు దెబ్బతిన్నాయి.

కూలిన ప్రహరీ

నల్లబెల్లి : ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ప్రహరీ కూలిన సంఘటన మండలంలోని అర్శనపల్లి, గుండ్లపహాడ్ టీఎస్‌ఎస్‌డబ్ల్యూసీ గోదాంలలో శుక్రవారం చోటు చేసుకుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఏఈ ప్రేమ్ నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని కూలిన గోడను పరిశీలించారు.



వరద ఉధృతికి కూలిపోయిన డ్రెస్సింగ్ రూం



సంగెం: ఇంటిని పరిశీలిస్తున్న సర్పంచ్ కిశోర్



సంగెం: గవిచర్లలో కూలిన ఇంటి ఎదుట సుశీల



పర్వతగిరి: పరిశీలిస్తున్న అధికారులు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట : వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లి గ్రామానికి చెందిన సపావట్ వాలికి రూ.1.50లక్షలు, బజ్జుతండాకు చెందిన తేజావత్ రాజన్నకు రూ.2లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్‌ఓసీ ద్వారా వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేద వారు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. గోవిందాపూర్ ఎంపీటీసీ దేవ్‌నాయక్, బజ్జుతండా సర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలి



బాధితుడిని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట : భారీ వర్షాలతో గోడలు కూలి, ఇళ్లు ధ్వంసమైన బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పట్టణంలో గోడలు కూలి ఇళ్లు ధ్వంసమైన వాటిని పరిశీలించి పరామర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ భారీ వర్షాలతో నిరాశ్రయులైన, ఇల్లు శిథిలమైన కుటుంబాలకు తక్షణ సహాయంగా ప్రభుత్వం రూ.10వేలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓర్సు తిరుపతి, బత్తిని రాజేందర్, దండెం రతన్‌కుమార్, సారంగం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన అధికారులు

చెన్నారావుపేట : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ భారతి, స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ మలినేని శ్రీనివాస్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని లింగాపురంలో భారత ప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అధికారులు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తప్పెట రమేష్‌తో కలిసి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్‌లు, గృహాలను సందర్శించారు. గ్రామ వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వాహణ కార్యక్రమం ప్రతి రోజు నిర్వహించాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణ, మురికి నీటి కాల్వలను శుభ్రం చేయాలన్నారు. పర్యవేక్షణలో టీం సూపర్‌వైజర్ శ్రీనివాస్, స్వచ్ఛ పర్యవేక్షణ గ్రామీణ అధికారులు సంబు సాయికుమార్, మధు, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఎఫ్‌ఏ రమేష్, అంగన్‌వాడీ టీచర్ ఊర్మిళ, హేమలత, ఆశవర్కర్‌లు సంధ్య, అరుణ, శారద, తేజ, రాజు ఉన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా

- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నడికూడ : అధైర్య పడొద్దు.. అండగా ఉంటానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నార్లాపూర్ గ్రామంలో పర్యటించి వరద ముంచెత్తిన్న ప్రాంతాలను, దెబ్బతిన్న ఇండ్లను, రోడ్లను పరిశీలించి, స్థానికంగా ఉన్న ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధైర్య పడొద్దు అండగా ఉంటా, బాధితులకు వెంటనే పునరావాసం కల్పించాలని అధికారులకు సూచించారు. ఇండ్లు కోల్పోయిన వారందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు ధైర్యంగా ఉండాలని కోరారు. నార్లాపూర్ నుంచి వెంకటేశ్వర్లపల్లె గ్రామాల మధ్య వరద తీవ్రతకు తెగిపోయిన రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే ధర్మారెడ్డి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరగంటి మహేందర్ ,ఎంపీపీ మచ్చ అనసూర్య,బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



నర్సంపేట: కూలిన ఇంటి గోడను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్



పర్వతగిరి: వడ్లకొండలో కూలిన ఇంటి గోడను పరిశీలిస్తున్న సర్పంచ్ రాజు యాదవ్

నర్సంపేట : భారీగా కురుస్తున్న వర్షాలతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్ సూచించారు. ఈ మేరకు పట్టణంలోని పలు వార్డులలో శుక్రవారం కూలిపోయిన ఇళ్లను, వర్షానికి నీరు నిలిచిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాలతో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఎమ్మెల్యే సహకారంతో ఆదుకుంటామన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పర్వతగిరి : భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని వడ్లకొండలో శుక్రవారం భారీ వర్షాలకు కూలిన ఇళ్లు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. ఉప సర్పంచ్ ఉప్పలయ్య, పంచాయతీ కార్యదర్శి సునీల్, రంగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మణిపూర్ దోషులను శిక్షించాలి



శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

నర్సంపేట : మణిపూర్‌లో మహిళలపై దాడి చేసి నగ్నంగా ఊరేగించిన దోషులను కఠినంగా శిక్షించాలని పాస్టర్ ఫెలోషిప్ జిల్లా ఉపాధ్యక్షుడు పిబి.రూబెన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం డివిజన్ షాలోమ్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ మైనార్టీ క్రైస్తవులపై జరుగుతున్న దాడులు, చర్చిల ధ్వంసం చేసి కాల్చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రామగోని కొమురయ్య, శ్రీనివాస్, ఎస్.సాగర్, క్రాంతిపాల్, జాన్సన్, వెంకన్న పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నల్లబెల్లి: సమ్మెలో పాల్గొన్న కార్మికులు



నల్లబెల్లి: భిక్షాటన చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు



నర్సంపేట రూరల్: దీక్ష చేస్తున్న జీపీ కార్మికులు



ఖానాపురం: ఒంటి కాలిపై నిల్చొని నిరసన

నర్సంపేట రూరల్ : జీపీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ మండల అధ్యక్షుడు ఆనంద్ అన్నారు. నర్సంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన దీక్షలు శుక్రవారం 23వ రోజుకు చేరుకున్నాయి. శనిగరం రాజేశ్వర్, యాకుబ్‌పాష, రాజేశ్వర్, కృష్ణ, చిన్న, రమేష్, శ్రీనివాస్, కోటి, శ్రీనివాస్, సుధాకర్, శ్రీశైలం, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఒంటి కాలిపై నిల్చొని నిరసన

ఖానాపురం : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు ఒంటి కాలిపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జీపీ కార్మిక జేఏసీ మండల అధ్యక్షుడు కాసు యాకయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఉస్మాన్, కుమారస్వామి, భిక్షపతి, యాకుబీ, రాములు, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

సవతి తల్లి ప్రేమ చూపడం సరికాదు

నల్లబెల్లి : గ్రామ పంచాయతీ కార్మికులపై కేసీఆర్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపడం సరికాదని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో జీపీ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం 23వ రోజుకు చేరుకుంది. తమ సమ్మెపై ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. గుగ్గిళ్ళ వెంకటేశ్వర్లు, దుర్గనాల రాజుకుమార్, ఆసం రవి, గుగులోత్ రాజు, జాటోత్ సాంబయ్య, కూచన కిషన్, సాద వెంకటస్వామి, పులి చక్రపాణి, గద్దమీది తరుణ్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందిస్తాం..



ఖానాపురం: మందులు అందజేస్తున్న జ్యోతి



నల్లబెల్లి: గొల్లపల్లిలో వైద్యపరీక్ష చేస్తున్న డాక్టర్

ఖానాపురం : అధైర్యపడకండి.. ఇటీవల కురిసిన వర్షాలతో జ్వరాలబారీన పడిన వారందరికీ మెరుగైన వైద్యం అందిస్తామని ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జ్యోతి అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షాలతో జ్వరాల బారిన పడిన వారి ఇళ్లను శుక్రవారం ఆమె సందర్శించారు. ఇంటింటికి వెళ్లి జ్వరం లక్షణాలు ఉన్న వారిని గుర్తించి మందులు ఇచ్చారు. సీజనల్ వ్యాధులు నివారణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలను వివరించారు. గ్రామ పంచాయతీల స్థాయిలో సీజనల్ వ్యాధులు, జ్వరాలు అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల 10 నిమిషాలు ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవడం వల్ల దోమల నివారించవచ్చని సూచించారు. దోమల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.కార్యక్రమంలో కొత్తూరు పల్లె దవాఖాన డాక్టర్ కల్పన, హెచ్‌వి దేవిక, ఏఎన్‌ఎం సునీత, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు కృషి చేయాలి

నల్లబెల్లి : పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శశి కుమార్ అన్నారు. మండలంలోని గొల్లపల్లిలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమతెరలను వాడుతూ మలేరియా, ఫైలేరియా తదితర వ్యాధుల బారిన పడకుండా ప్రాణాలు కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ పల్లె డాక్టర్ నగేష్, హెల్త్ సూపర్‌వైజర్ దామోదర్ రెడ్డి, వైద్య సిబ్బంది సరిత, దివ్య. ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా మార్చాలి



శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలోని మచ్చర్లయ్య గట్టును పర్యాటక కేంద్రంగా మార్చాలని శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడు లేని విధంగా శాయంపేట మచ్చర్లయ్య గట్టుపై జలపాతాలు ఏర్పాడ్డాయని తెలిపారు. మచ్చర్లయ్య గట్టుపై స్వయంభుగా వెలిసిన శ్రీ మత్స్యగిరి స్వామి పక్కనే జలపాతాలు ఏర్పడడంతో గ్రామంలోని ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి సంతోషంగా గడుపుతున్నారని అన్నారు. భారీ వర్షాలతో ఎన్నడూ లేని విధంగా మచ్చర్లయ్య గట్టుపై జలధారలు రావడంతో శ్రీ మత్స్యగిరి స్వామి ఆశీసులతో ప్రజలు, యువకులు తరలివచ్చి ఆనందంగా గడుపుతున్నారు.